# జాతకం

శ్రీ పద్మజా మేడమ్ గారికి యం.శ్రీలక్ష్మి నమస్కారాలు. నాకు ఇంకా వివాహం కాలేదు. ఆస్తిలేదు, తల్లిలేదు. నా వయస్సు 43 సంవత్సరములు నాన్నగారు సేవ చేస్తూ మా అన్నయ్యలు నెలనెలా ఇచ్చే సొమ్ముతో సాగిస్తున్నాను. దయచేసి నా జీవితం, వివాహం, ఉపాధి, సంతానం, స్వగృహ యోగం ఉన్నాయా లేదా తెలుపగలరు. జీవితాంతం ఎలా నెట్టుకు రావాలో తలుచుకుంటే భయమేస్తుంది. దయచేసి చేయవలసిన పూజలు తెలపండి.

పేరు : యం.శ్రీలక్ష్మి

పుట్టినతేది : 15-06-1968

# నా జీవితం ఇంతేనా?

సమయం : రాత్రి గం॥ 07.30 ని॥

జన్మస్థలం : అనకాపల్లి, విశాఖపట్టణం జిల్లా

శ్రీలక్ష్మి!, మీది మకరరాశి, శ్రవణ నక్షత్రం, ధనుర్లగ్నం. అయితే మీరు అడిగిన ప్రశ్న ప్రకారం అన్ని యోగాలున్నాయి. కానీ, చాలా ఆలస్యమే కనబడుతున్నది. కావున క్రింద సూచించిన పరిహారాలు తప్పనిసరిగా పాటించండి.

**పరిహారాలు:**

1. చేతికి నవరత్నాలు, ముత్యం, పచ్చ వుంటే తీసెయ్యండి.
2. ప్రతి బుధవారం శివాలయాన్ని దర్శించండి (17 వారాల పాటు)
3. చేతికి కెంపు + పుష్యరాగం (2 క్యారెట్లు) కలిపి కుడిచేతి ఉంగరం వేలికి ధరించాలి.
4. ఉత్తర దిశలో ఇబ్బందులున్న ఇంట్లో మీరు నివశిస్తున్నట్లుంది. ఒకవేళ అదే నిజమైతే.. ఉత్తర ముఖద్వారం, ఉత్తరం తలుపు, ఉత్తరం పెరుగుదల, ఉత్తరాన ఏదో అడ్డంకి ఉన్నట్టుంది. దాన్ని వెంటనే సరిచేసుకుంటే కానీ మీ జాతకంలో దోషాలు సంపూర్ణంగా తొలగిపోవు.

★★★

నా పేరు: నీరజ, పుట్టిన తేది: 1 నవంబర్ 1969, సత్తెనపల్లి, గుంటూరు జిల్లా.

ప్రశ్న: మెడికల్ టెన్షన్, ఇంటి సమస్యలు, ఆరోగ్య సమస్యలు

2011 నవంబర్ 8 నుంచి అనారోగ్యం. ఇంకా పెరిగే అవకాశం, క్లినిక్ సమస్యలు. 2009 చాలా ఇబ్బందికరంగా కనబడుతోంది.

**పరిహారాలు...**

1. చంద్రుడు అననుకూలము.
2. ప్రతి సోమవారం దేవాలయ సందర్శన. 3. శని, గురు జపం.
4. ముత్యం పనికిరాదు, నీలం వద్దు.
5. రూబీ (కెంపు) + పుష్యరాగం వెంటనే ధరించాలి (కుడిచేతి రింగ్ వేలికి కలిపి). 6. వాస్తు ప్రకా రం 'వాయవ్యం' పనికిరాదు.

తెగటం, పెరగటం వీధిశూల, ద్వారం, ముఖ ద్వారం ఎత్తు, కామన్‌వాల్ ఇవి అన్నీ కానీ, కొన్ని కానీ 'వాయువ్యం' లో వుండుట చాలా తప్పు. నరాలకు సంబంధించిన ఇబ్బందులు, మానసిక అంశాంతి వంటి ఇబ్బందులు ఉన్నాయి. కావున పైన చెప్పిన పరిహారాలు తప్పకుండా పాటించండి.



డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు,
ఫోన్: 8143383814.
www.padmajaastro.com

★★★

నా పేరు ఈశ్వరరావు, పుట్టిన తేది: 12 నవంబర్ 1969, పుట్టిన సమయం: 11.55 (పగలు), పుట్టిన ఊరు మండలం: టెక్కలి.

ప్రశ్న: నా యొక్క జాతకకుండలి సంపూ ర్ణంగా నిర్మొహమాటంగా వివరించగలరు. అలాగే మా ఇద్దరు అమ్మాయిల జాతకాలకు కూడా పరిష్కరా మార్గం తెలియజేయండి. వారి వివరాలు కూడా ఇస్తున్నాను.

1. సీతామహాలక్ష్మి, పుట్టిన తేది: 12 ఏప్రిల్, పుట్టిన సమయం: 11.25 (అర్ధరాత్రి), పుట్టిన ఊరు: విశాఖపట్నం

ప్రశ్న: మా అమ్మాయి జన్మకుండలి సంపూర్ణంగా తెలియజేయండి.

ఈశ్వరరావు గారూ, పత్రికాముఖంగా పూర్తి జన్మకుండలి వివరించడం సాధ్యమవుతుందా ఒకసారి ఆలోచించండి. అది సాధ్యం కాదు. ఎవరికైనా సరే క్లుప్తంగానే వివరిస్తాం. ఎందుకంటే.. మీలాంటి పాఠకుల ప్రశ్నలకు కూడా సమాధానం ఇవ్వాలి కదా! మీకు సంపూర్ణంగా తెలుసుకోవాలంటే వ్యక్తిగతంగా వచ్చి కలవండి.

★★★

పద్మజా రాణి గారికి, మా రెండవ అమ్మాయి శ్రీదేవి 8-2-1967లో కటక్ నగరం (ఒరిస్సా)లో మధ్యాహ్నం 3.00 గం॥లకు జన్మించింది. బీ.ఎస్సీ., బీ.ఎడ్ చేసి టీచర్‌గా పనిచేస్తుంది. అమెకు ఇద్దరు ఆడ పిల్లలు. భర్త 16-8-1961లో జన్మించాడు. జన్మస్థలం తెలియదు. ఒక సంఖ్య 99 అను కున్నాను. వారి వైవాహిక జీవితం ఏమీ బా గుగాలేదు. పాము, ముంగిసల్లా పోట్లాడు కుంటారు. అల్లుడగారు పీర్‌లెస్‌లో జూనియ ల్ అసిస్టెంట్. అతనికి తల్లితండ్రులు లేరు. తగు సలహా ఇవ్వగోరుతున్నాం.

– పి. బాలకృష్ణారావు, గాజువాక

మీ అమ్మాయిది శ్రవణ నక్షత్రం, నడిచే దశ – గురు దశ, లగ్నం – మీధునం, రాశి – మకరం. అయితే 99 నుంచి 2015 దాకా అంతగా బాగోలేదు. వైవాహిక సమస్యలు తప్పవు. అయితే దీనికి మీరు అత్యవసరంగా కొన్ని పరిహారాలు పాటించాలి.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ....................................

పుట్టిన తేదీ : ....................................

పుట్టిన సమయం : ..............................

పుట్టిన ఊరు (మండలం) : ..................

ప్రశ్న : ....................................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, (Near) Ayappa Society, Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# రాశిఫలం

## 5-1-2014 నుండి 11-1-2014



**మేషం: అశ్వని, భరణి, కృత్తిక 1వ పాదం** (చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, అ)

సంఘంలో పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. ఉద్యోగస్తులకు ఉద్యోగంలో ఉన్నత స్థితి వస్తుంది. విద్యార్థులు పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధిస్తారు. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు భూముల విలువ పెరిగి అధిక లాభాలు సంపాదిస్తారు.



**వృషభం: కృత్తిక 2, 3, 5 పా॥ రోహిణి 4వ పా॥ మృగశిర 1, 2 పా॥** (ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వూ, వే, వో)

అనారోగ్య సమస్యలనుండి విముక్తి లభిస్తుంది. ధన ధాన్య వస్త్ర లాభము. దగ్గర బంధువులతో కలసి విందు వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. పుణ్యక్షేత్రములను సందర్శిస్తారు. ప్రేమికుల మధ్య విభేదాలు వస్తాయి.



**మిథునం: మృగశిర 3, 4 పా॥ అర్ధ. పునర్వసు 1, 2, 3 పా॥** (కా, కీ, కూ, ఖాం, జా, చా, కే, కో, హా)

మీలో ఉన్న ప్రతిభకు తగిన గుర్తింపు అవకాశం వస్తుంది. ధన సంపాదన కొరకు నూతన మార్గాలు అన్వేషిస్తారు. కోచింగ్ సెంటర్లు, విద్యా సంస్థలు వంటివి ప్రారంభిస్తారు. స్త్రీల నుండి, మిత్రుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది.



**కర్కాటకం: పునర్వసు 4 పా॥ పుష్యమి. అశ్లేష** (హీ, హు, హే, హొ, డా, డీ, డూ, డే, డో)

కోర్టు సమస్యల నుండి విముక్తి లభిస్తుంది. ఉద్యోగస్తులకు దూరప్రాంతములకు బదిలీలు జరుగును. వ్యవసాయదారులు. అధిక పెట్టుబడులు పెట్టినప్పటికీ తగిన ఫలితం పొందక పోవచ్చును. పిల్లల నడవడికను గమనించవలసి ఉంటుంది.



**సింహం: మఖ, పుబ్బ, ఉత్తర 1 పా॥** (మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే)

తీర్థయాత్రలు చేస్తారు. దైవభక్తి పెరుగుతుంది. ఇతరులను సన్మార్గంలో పెట్టే ప్రయత్నం చేస్తారు. రాజకీయ నాయకులపై ప్రత్యర్థులు ఎదురుదెబ్బ తీయాలనే ప్రయత్నం చేస్తారు. మీకు అత్యంత అప్తుడైన వ్యక్తి ప్రమాదంలో చిక్కుకుంటాడు.



**కన్య: ఉత్తర 2, 3, 4 పా॥, హస్త చిత్త 1, 2 పా॥,** (టో, పా, పీ, పూ, షా, ణా, ఢా, పే, పో)

సంతాన అభివృద్ధికై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్య,న్యాయవాదవృత్తిలో ఉన్నవారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. కోర్టు విషయలలో వాయిదా కోరడం మంచిది. శుభకార్య ప్రయత్నాలు ఏదోకారణం వలన వాయిదా పడతాయి. కళాకారులకు ఆధ్యాత్మిక రంగంలో వారికి అభివృద్ధి కలుగును.



**తుల: చిత్త 3, 4 పా॥ స్వాతి, విశాఖ 1, 2, 3 పా॥** (రా, రీ, రూ, రే, రో, తా, తీ, తూ, తే)

రావలసిన ధనం చేతికి వస్తుంది. స్థిరాస్థులపైన, భూములపైన ఆదాయం లభిస్తుంది. మీ ఆప్త మిత్రునికి ప్నమాదం జరుగుతుం. న్యాయవాదులు ప్రత్యర్థులకన్నా ముందుంటారు. కుటుంబ పెద్దకు అనారోగ్య సూచనలు ఉన్నాయి.



**వృశ్చికం: విశాఖ 4 పా॥, అనురాధ, జ్యేష్ట** (తో, నా, నీ, నూ, నే, నో, యా, యీ, యూ)

సేహితులతో మనఃస్పర్ధలు వస్తాయి. శరీరం గాయములకు గురి అవుతుంది. ఆపరేషన్లు వంటివి జరుగువచ్చును. ప్రభుత్వం వారికి చెల్లించవలసిన ధనం చెల్లిస్తారు. స్థిరాస్థులపై పెట్టుబడి పెడతారు. గృహ అవసరములకు కావలసి వస్తువులు సమకూర్చు కుంటారు.



**ధనుస్సు: మూల, పూర్వాషాడ, ఉత్తరాషాడ 1 పా॥** (యే, యో, బా, బీ, భూ, ధా, భా, ఢా, బే)

ఉద్యోగం కొరకు ప్రయత్నం చేయువారి ఆశలు నెరవేరును. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్ వస్తుంది. వ్యాపార భాగస్తులు చెడ్డవారి ప్రోత్సాహంతో మీకు వ్యతిరేకంగా పనిచేస్తారు. గతంలో చేసిన పొరపాట్లకు పెద్ద మొత్తంలో మూల్యం చెల్లిచవలిసివస్తుంది.



**మకరం: ఉత్తరాషాడ 2, 3, 4 పా॥, శ్రవణం, ధనిష్ట 1, 2 పా॥** (బో, జా, జీ, జూ, జో, ఖా, గా, గీ)

అధిక వత్తిడి ఉంటుంది. కంప్యూటరు రంగంలోని వారికి ఆర్థిక రంగంలో ఉన్నవారికి మంచి అవకాశములు వస్తాయి. విదేశి ప్రయత్నాలు ఫలిస్తాయి. చర్మసంబంధ వ్యాధులుభాధిస్తాయి. అనంసర ప్రయాణములు విసుగును కలిగిస్తాయి.



**కుంభం: ధనిష్ట 3, 4 పా॥ శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా॥** (గూ, గే, గో, సా, సీ, సూ, సే, సో, దా)

అర్థిక వ్యవహారములు లాభిసాటిగా సాగుతాయి. రాజకీయ పారిశ్రామిక రంగముల వారికి అన్ని విధాలా ప్రోత్సాహకరంగా ఉంటుంది. విద్యారంగంలో ఉన్న వారికి గౌరవము పెరుగుతుంది. పాతమిత్రులను కలుసుకొని అనందంగా గడుపుతారు.



**మీనం: పూర్వాభాద్ర 4 పా॥, ఉత్తరాభాద్ర, రేవతి** (దీ, దూ, శ్యాం, ఝా, థా, దే, దో, చా, చీ)

సంతానం కొరకు అధికంగా ఖర్చు చేయవలసి వస్తుంది. వాహనములు స్థలాలు కొనుగోలు చేస్తారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం .చర్చా గోష్టులలో పాల్గొంటారు. భాగస్తులతో విభేదాలు, భార్యకు అనారోగ్య సమస్యలు కలుగును.